**Eenadu**

# తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లోనే ఎస్సై రాత పరీక్ష

**ఈనాడు, అమరావతి:** ఆంధ్రప్రదేశ్ పోలీసు కమ్యూనికేషన్స్, వేలిముద్రల విభాగంలో ఎస్సై పోస్టుల భర్తీ కోసం ఏపీ పోలీసు నియామక మండలి జారీ చేసిన ప్రకటనలో స్వల్ప మార్పులు చేసినట్లు పోలీసు నియామక మండలి ఛైర్మన్ అతుల్‌సింగ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో జారీ చేసిన ప్రకటన ప్రకారం ఈ ఉద్యోగాల కోసం నిర్వహించే రాత పరీక్షను తెలుగు, ఆంగ్లం, ఉర్దూ మాధ్యమాల్లో రాసేందుకు అవకాశం కల్పించారు. తాజాగా జారీ చేసిన సవరణ ప్రకటనలో ఉర్దూ మాధ్యమంలో రాసే అవకాశాన్ని తొలగించారు.